


# దగ్గేట్

పాలడుగు వెంకటేశ్వర రావు

సీతారామయ్య పల్లెటూళ్ళో పుట్టి పెరిగినవాడు. పుట్టి పెరిగిన వూరినే పట్టుకుని వేళ్ళాడుతూ వున్నవాడు ఆ మట్టిలోనే కలిసిపోవాలని కలలు కంటున్నవాడు పల్లెటూళ్లల్లో బస్తీల్లోలాగాకాదు, అక్కడ ప్రతివాడూ—మంచి అయినా, చెడు అయినా, ప్రక్కవాడ్ని గురించి తప్పకుండా పట్టించుకుంటాడు తనకు సంబంధించకపోయినా ప్రతీ విషయాన్నీ పూసుకుందామనుకుంటాడు. సీతారామయ్యకు పిల్లల్లేరు భార్యా, తనూ — ఇద్దరే పూర్వీకులు ఇచ్చిపోయిన పొలం కొద్దిగా వున్నది దానిమీద ఏటా ఎంతో కొంత వస్తుంది తిండానికీ, వుంటానికీ ఆ ఇద్దరికీ అది చాలు. అందువలన సీతారామయ్యకి ఆ సంసారాన్ని లాగటం గురించిన చింతలులేవు బాదరబందీలూ లేవు చికాకులు లేవు

ప్రొద్దున్నే కాఫీ పుచ్చుకుని, స్నానం చేశాక, మళ్ళీ భోజనాల వేళవరకూ సీతారామయ్యకు తీరుబడే! వుతికిన నీరుకావి పంచా, చేతుల బనీనూ ధరించి, వూరిమీద పడతాడు సీతారామయ్య అతనికి ఆ వూళ్ళో తెలీనివాళ్ళు లేరు ఆడా, మగా, పెద్దవాళ్ళూ, పిల్లలూ, ముసలివాళ్ళూ, ముతకవాళ్ళూ వూళ్ళో కలయదిరుగుతూ కనపడిన ప్రతివాళ్ళనూ, చనువుగా పలకరించిగానీ ముందుకు కదలడు సీతారామయ్య అంతేగాదు, పొలిమేరల వరకూ విస్తరించివున్న ఆ వూరి పంట పొలాల్నీ, చెట్నూ చేమల్నీ, బావుల్నీ, తోటల్నీ, కాలవల్నీ, కంపల్నీ, తరచూ, పనివున్నా లేకపోయినా కూడా, కలిసి పరామర్శించటం సీతారామయ్య అలవాటు! మధ్యాన్నం భోజనం ముగించాక, కాసేపు విశ్రాంతిగా నడుం వాల్చి, ఆ తరవాత చల్లబడినాక, బయలుదేరి పోయి వూరికి రెండు ఫర్లాంగులు దూరంలో వున్న కాలువ వంతెనమీద కూర్చుని, బాగా ప్రొద్దుపోయేదాకా, కాలవగట్టుమీద వున్నతారు రోడ్డుపై పోతూన్న బస్సుల్నీ, కారుల్నీ వాటిల్లో ప్రయాణం చేసే మనుషుల్నీ చూడటం, ఆ వంతెనమీంచి పొలం పనులకు వచ్చిపోతూవుండే పశువుల్నీ, రైతుల్నీ, పల్లెపడుచుల్నీ, యువకుల్నీ, స్కూలు కుర్రాళ్ళనీ పలకరించి, అదీ ఇదీ ముచ్చటించటం, సీతారామయ్య అలవాటు సీతారామయ్య పెద్దవాళ్ళల్లో పెద్దవాడు చిన్నవాళ్ళల్లో చిన్నవాడు ఆడంగులకు తలలో నాలుక లాంటివాడు వూర్లో ఎవరి దగ్గరా అతనికి అరమరికలు లేవు ఎవరికీ కూడా అతని దగ్గర రహస్యాలు వుండవు సీతారామయ్య వట్టి బోళా మనిషి మంచి మనసున్నవాడు

ఇప్పుడు సీతారామయ్య వయస్సు అరవై సంవత్సరాలు అయినా ఏ జబ్బూ ఇంతవరకూ ఎరుగని అతని కాయశరీరం ఉక్కులాగా వుంటుంది వొంట్లో బలం తగ్గలేదు కంటిచూపు ఏ మాత్రం తగ్గలేదు చకచకా అడుగువేసి గంటకి పదిమైళ్ళు అవలీలగా నడిచేయగలడు అతని చెవులు ఈనాటికీ పాము చెవులే!

ఆ రోజూ — మామూలుగానే సూర్యుడు తూర్పువేపు వుదయించాడు గాలి వీస్తూ వుంది తారురోడ్డుమీద బస్సులూ, కారులూ పరుగులు దీస్తూనేవున్నాయి పచ్చని పంట పొలాల మధ్యన, చుట్టూ విస్తరించివున్న మామిడి తోపుల చాటున, ఆ వూరు, పరువం అందిపుచ్చుకున్న పడతిలాగా, ముగ్ధమనోహరంగానే వున్నది! కానీ — ఆ రోజు సీతారామయ్య నిత్యకార్యక్రమానికి ఆటంకం ఏర్పడింది!

ఆ రోజు — ఇంకా పూర్తిగా తెల్లవారకుండానే ప్రక్క ఇంటిలోనుంచి కావమ్మ ఏడ్పులు వినపడ్డాయి! గుండెలు గుబగుబలాడిన సీతారామయ్య అక్కడికి పరుగెత్తాడు కావమ్మ ఏడుస్తూ వుంది వినేవాడి గుండెలు, అవిసేలాగా ఏడుస్తూవుంది అప్పటికే నలుగురూ పోగయివున్నారు అందరూ ఆమెను ఓదారుస్తున్నారు రిక్షాలోంచి కావమ్మ చిన్నకోడలి శవాన్ని క్రిందకి దించుతున్నారు నెల్లాళ్ళనుంచీ కోడలు గుడివాడలో హాస్పటల్‌లోవుంది బిక్క మొహాలు పెట్టుకుని దీనంగా కావమ్మ ప్రక్కన నుంచునివున్న పదేళ్ళ కుర్రవాడ్నీ, ఏడు సంవత్సరాల చిన్నదాన్నీ చూసి అక్కడ చేరిన నలుగురూ జాలి పడ్డారు. వాళ్ళు ఆ చచ్చిపోయినావిడ పిల్లలు ఆ ఇంట్లో ఆరేళ్ళు కాపురం చేసినా, ఆ కోడలు ఏనాడూ సుఖపడిందిలేదు! ఆమె భర్త మంచివాడు కాదు ఆవిడ్ని అతను ఎన్నోవిధాలుగా హింసించాడు అతనికి లేని దురలవాటు లేదు తాగివచ్చి తిట్టేవాడు కేకలేసి, డబ్బులు గావాలని కొట్టేవాడు తల్లని గౌరవం లేదు పెళ్ళాంమీద ప్రేమలేదు కనిపెంచినందుకు కావమ్మా, పెళ్ళి చేసుకున్నందుకు ఆ భార్యా, అతనివల్ల నరకయాతన అనుభవించారు అతనంటే అందరికీ అసహ్యం అతని బావమరదులు ఎద్దుల్లాంటివాళ్ళు కోపంతో వాళ్ళు అతనికి చాలాసార్లు బడితపూజ చేశారు! ఆ కోపమంతా అతను వడ్డీతో సహా పెళ్ళాంమీద తీర్చుకునేవాడు బాగా తాగి తాగి గుండె ఆగిపోయి, అతను చచ్చిపోయి రెండు సంవత్సరాలే అయింది! ఇప్పుడు పాపం ఆ కోడలూ పోయింది! పిల్లలు మిగిలిపోయారు వీళ్ల పని ఏంకాలి? అనుకున్నాడు సీతారామయ్య అతని ఆలోచనలు వెనక్కిపోయేయి

కావమ్మ ఆ వూరికి కాపురానికి వచ్చిన సందర్భం సీతారామయ్యకీ బాగా గుర్తువుంది కొత్తబట్టలు కట్టుకుని నవవధువుగా ఆ ఇంట్లో అడుగు పెట్టింది! ఇనప్పెట్టెలాంటి పెంకుటిల్లూ, పొలం, పుట్రా,

ప్రేమని రంగరించి, ప్రాణం పెట్టి పెంచుకుని వాళ్ళని పెద్దచేసావు ఆ పెద్దవాళ్ళు తమ దారి తాము చూసుకుని అలా వెళ్ళిపోయారు ఈ చిన్న గాడిద ఇలా తయారయి నిన్ను నానా బాధలూ పెడ్తున్నాడు ఇప్పటికయినా నీకు గ్రహింపు లేదా? ఎందుకమ్మా నీకీ తాపత్రయం? నంబూరులో నాకు తెలిసిన ఒక పెద్దమనిషి ఒక ఆశ్రమం నడుపుతున్నాడు అన్నీ వదిలేసి నువ్వు అక్కడ చేరి, శేష జీవితాన్ని కృష్ణా, రామా అంటూ గడిపెయ్యి—' అన్నాడు ఒకనాడు సీతారామయ్య

చిరునవ్వు నవ్వింది కావమ్మ అంతేగాని అతని సలహాని పట్టించుకోనలేదు

గంతకుతగ్గ బొంతా, అని — చిన్నకొడుక్కి పిల్లనిచ్చి పెళ్ళి చేస్తానని వచ్చాడు ఒక పెద్దమనిషి పెళ్ళి అనగానే ఎగిరి గంతులేసాడు వాడున్నూ హంగూ, ఆర్భాటమూ లేకుండానే పెళ్ళి అయింది, అన్నలూ, అక్కా, ఎవరూ రాకపోయినా!

నాలుగు సంవత్సరాలు బాగానే సాగింది సంసారం పిల్లాడూ, పిల్లదీ పుట్టారు ఆ తరువాత మోజు తీరింది వాడు పశువే అయ్యాడు విశ్చంఖలంగా ప్రవర్తించాడు. నరకాన్నే చవిచూపాడు భార్యకీ, తల్లికీ కూడా

'ఈ కావమ్మకి బుద్ధిలేదు వయసు మీద పడినా ప్రపంచంమీద ఆమె భ్రాంతి తీరలేదు ప్రతిరోజూ ఆ పశువు నానా గొడవా చేస్తాడు. ఈ భవబంధాల్ని త్రెంచుకుని, అన్నీ వదులుకుని ఆ ఆశ్రమంలో పడివుండమని, చిన్నపిల్లకి చెప్పినట్లు చెపుతున్నాను కాని నా మాట వినిచావదే! ఆ బాధల్లోనే తను పడివుంటానంటుందే! ఆ బుద్ధి ఆ కొడుక్కు లేదు ఈ జ్ఞానం ఈవిడకి రాదు ఇక రాదు' — అని చిందులు వేసాడు సీతారామయ్య

అట్లాగ నానా గత్తరా చేసి, అయినవాళ్ళతోనూ కానివాళ్ళతోనూ ఎన్నో పెంటగొడవలుపడి, తన్నులు తిని, అయినా బుద్ధిరాక, బురదలోపడి దొర్లే పందిలాగా, జ్ఞానం ఏంలేని పశువులాగా బ్రతికి, తను కావాలనుకున్నవాళ్ళందరికీ కన్నీళ్ళు తెప్పించి, వాళ్ళని నానా విధాలా నరకయాతనలకీ గురిచేసి, పాపిష్టి బ్రతుకు బ్రతికి, తప్పతాగి రోడ్లమీద అచేతనంగా పడిపోయి — తాగుడెక్కువయిపోయి, గుండెలు పుచ్చి, ఆ చిన్నకొడుకు అట్లా చచ్చిపోయి, పోయాడా —

పోతేపోనీ పీడ విరగడయిందని ఒక ఏడుపేడిచి, వూరుకోక, వాడిగురించే ఎన్నాళ్ళో గుండెలు పగిలేలాగా ఏడ్చి ఏడ్చి, చాలా రోజులు నీళ్ళూ నిప్పులూ మానేసింది కావమ్మ!

అదయింది

ఇక ఇప్పుడు — ఆ చిన్నపిల్లలిని గాలికి వదిలేసి, ఇక ఈ సంసారయాతన నాకు చాలురా భగవంతుడా అన్నట్లు — ఆ కోడలుపిల్లా — చచ్చి తన దారి తాను చూసుకుంది ఆ కావమ్మకే తనూ అన్యాయం చేసి వెళ్ళిపోయింది!

కావమ్మ ఏడుస్తూవుంది

ఏడుపే తన జీవన విధానం అన్నట్లుగా కోడలు శవం దగ్గర కూర్చుని మనసు మెలిదిరిగేలాగ శోకిస్తూ వుంది!



## ది గ్రేట్

కావలసినవాళ్ళకి కబుర్లు వెళ్ళినట్లున్నాయి కావమ్మ చిన్నకోడలి పుట్టింటివాళ్ళు — కోడలి అన్నలూ, వదినలూ — శోకాలుపెడ్తూ బండ్లు గట్టుకుని వచ్చేరు వారి నోళ్ళు చాలా పెద్దవి. వాళ్ళ మాటలు మొరటుగానూ అసహ్యంగానూ వున్నాయి వాళ్ళు కావమ్మనీ, కావమ్మ కొడుకుల్నీ ఆమె కూతుర్నీ, ఆమె కుటుంబాన్నీ అందర్నీ విడివిడిగానూ, కలిపి జమిలిగానూ — ఏడుస్తూనే — నానా మాటలూ అన్నారు దుమ్మెత్తిపోసారు కడుపు మంట తీరేదాకా తిట్టారు తమ పిల్లను ఆ ఇంట రాచి రంపాన పెట్టేరని అరిచి గోలపెట్టి బుడిబుడి ఏడుపులు ఏడిచేరు కబురు తెలిసిన కావమ్మ పెద్ద కొడుకు మాత్రమే — నల్ల కళ్ళజోడు పెట్టుకుని దిగేడు మిగతావాళ్ళు ఎవరూ రాలేదు

చిన్నకోడలి శవం వాకిట వుంది రావిచెట్టు క్రిందనుంచి భోరుమని ఒక కుక్క ఏడిచింది —

సీతారామయ్య తన ఆలోచనలని ఆపి, లేచి, కావమ్మ పెద్దకొడుకు దగ్గరకి వెళ్ళేడు అతన్తో — కావలసిన కార్యం గురించి ప్రస్తావించాడు అతను లోపలికి వెళ్ళి, కావమ్మతో మాట్లాడి, మరలా సీతారామయ్య దగ్గరకి వచ్చేడు — సీతారామయ్య చేతిలో నాలుగు బంగారపు గాజులు పెట్టేడు 'ఇదిగో ఇవి అమ్మి కార్యం జరిపించండి' అన్నాడు, నిర్లిప్తంగా

'అబ్బాయ్, ఎక్కడివీ ఇవి?' అని అడిగాడు సీతారామయ్య, కడుపులో దేవినట్లయి

'ఇవా! ఇవి మా అమ్మ గాజులులెండి' అని హడావుడిగా అవతలికి వెళ్ళిన, ఆ సుపుత్రుడ్ని చూసి పళ్ళు పటపట కొరికాడు, సీతారామయ్య

ఎలాగోలాగ, చిన్నకోడలు మట్టి అయిపోయింది అంతే తమ పని అయిపోయిందన్నట్లుగా చేతులు దులుపుకుని, ఆ బిడ్డలు ఇద్దర్నీ గాలికే వదిలేసి — ఎంతో ఆర్భాటం చేసినా ఆమె పుట్టింటివారు, అంత ఆర్భాటంగానూ, తమకేదీ పట్టనట్లుగా, బళ్ళు గట్టుకుని — తమ ఇళ్ళకి వెళ్ళిపోయారు తనకి మాత్రం ఏం పట్టింది అన్నట్లుగా —

ఆ కావమ్మ పెద్దకొడుకూ, అన్నీ దులుపుకుని, ప్రయాణానికి సిద్ధమవుతూ, పోటానికి రడీగా వుండగా, ఇక ఉండబట్టలేక, అతన్ని అడిగాడు సీతారామయ్య, దిగులుగా

'అబ్బాయ్! వెళ్ళిపోతున్నావా? నువ్వుకూడా ఇప్పుడే వెళ్ళిపోవాలా?'

'ఆఁ అవతల పన్లున్నాయ్ వెంటనే వెళ్ళాలి' అన్నాడతను, దర్పంగా

'మరి, ఆ దిక్కూమొక్కూలేని పిల్లల్ని ఏంచేద్దామంటావ్? ఆలోచించాలి గదా'

'ఇది బాగానే వుందండోయ్! నన్నేం చెయ్యమంటారూ?' కస్సుమన్నాడు అతను

'వాళ్ళు ఎంత కాదనుకున్నా నీ స్వంత తమ్ముడి పిల్లలు బాబూ! వాళ్ళయొక్క దురదృష్టంకొద్దీ, తల్లీ తండ్రీ లేనివాళ్ళయ్యారు అటువంటి పరిస్థితుల్లో'

'భలేవారండీ! అసలు మొహం కూడా చూపించని, మా తమ్ముళ్ళూ ఆ మిగతావాళ్లూ మంచివాళ్ళా?! ఏదో — పాపం అని వచ్చిన పాపానికి ఈ నెపం నామీద పెడ్తున్నారా?! ఇదెక్కడి న్యాయమండీ?!' — కరిచాడతను

'నే నెవరిమీదా నెపం వెయ్యటంలేదు బాబూ! బాధ్యత అంటూ ఒకటి వుంటుంది గదా! ఈ పరిస్థితుల్లో ఆ పిల్లల్ని గాలికి వదిలేసి — ఎవరిదార్ని వాళ్ళం వెళ్ళిపోతామా? న్యాయం గాదు గదా? ధర్మం అంటూ ఒకటి వుంటుంది, చూడూ'

గలగల వికటంగా నవ్వి — 'పోనీ ఒక పని చెయ్యరాదా?' కళ్ళు ఆర్పుతూ అన్నాడు అతను

'అలాగే చేద్దాం చెప్పు ఏం చేద్దాం?!' ఉత్సాహంగా ఎదురుచూశాడు సీతారామయ్య

'పాపం వాళ్ళంటే మీకు జాలిగావున్నట్లుంది మీకూ పిల్లలు లేరుగదా! ఆపిల్లల్ని మీరేపెంచుకోండి' అనేసి రొమ్ము విరుచుకుని స్టయిల్‌గా నడిచి వెళ్ళిపోయాడు, పెద్దకొడుకు అసహ్యంతో తుపుక్కున రేగు కంపమీద వూశాడు సీతారామయ్య అతని కళ్ళు ఎర్ర బడ్డాయి నల్లకళ్ళజోడు పెట్టుకుని, పిర్రల్ని వూపుకుంటూ, వెళ్ళిన అతని వెనకాలే వంతెన దాకా వెళ్ళాడు సీతారామయ్య, పళ్ళు నూరుతూ అలా తన వెనకాలే వచ్చిన సీతారామయ్యని శత్రువుని చూసినట్లుగా చూసి అటువైపునకు తిరిగి నుంచున్నాడు, కావమ్మ పెద్దకొడుకు ఎవర్తోనో అనవసరమైన హస్కు కొట్టాడు

చాలాసేపయింతర్వాత బస్సు వచ్చింది రాక్షసిలాగా

గబగబ అందులో ఎక్కి, తిరిగిచూడకుండా వెళ్ళిపోయాడు. — కావమ్మ పెద్దకొడుకు ఎర్రగా దట్టంగా దుమ్మురేగింది, బస్సు వెనకాల్ల

వికలమైన మనస్సుతో—చాలాసేపు ఆ వంతెన గోడమీదే కూర్చున్నాడు సీతారామయ్య అతనికి కళ్ళు తిరిగినట్లయింది కడుపులో దేవినట్లుగా వుంది అయోమయం అన్పించింది

తల్లీ తండ్రి లేని ఆ పిల్లలు — ఆ ఇద్దరూ అతని కళ్ళలోనే మెదుల్తున్నారు ముడ్డీమించి జారి

### రోడ్డు ప్రమాదాల్లో పిల్లలు!

పశ్చిమ జర్మనీలో రోడ్డు ప్రమాదాల్లో చిన్నపిల్లలు ఎక్కువగా మరణిస్తున్నారు రోజుకు సగటున వీరి సంఖ్య 32 ఉంటుంది వీరుకాక మరో 1300 మంది ప్రమాదాల్లో గాయపడుతున్నారు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రభుత్వం ఒక బృందాన్ని నియమించింది కార్ల వేగం నివాస ప్రాంతాలలో 30 కి.మీ., రహదార్లపై 130 కి.మీ. మించరాదని ఈ బృందం సిఫారసు చేసింది వేగం అదుపు మించటం, డ్రైవింగ్ చేసేటప్పుడు ఏర్పడే మొండితనం ప్రమాదాలకు కారణమని ఈ బృందం తెలియచేసింది మామూలు మనుషులు సైతం డ్రైవింగ్ సీట్లో కూర్చుంటే మొండి మనుషులుగా తయారవుతారని ఈ బృందం విచారం వ్యక్తం చేసింది

పోతున్న లాగు, చెదిరి మొహంమీద పడినజుట్టు, ఏడ్చి ఏడ్చి వుబ్బిన లేతకళ్ళతో దీనంగా చూస్తున్న పిల్లవాడు వెలిసిపోయిన గౌనూ, చిందర వందరగా అస్తవ్యస్తంగావున్న చింపిరి జుట్టూ, అమాయకంగా గుండెల్ని కెలికే చూపులూ వీళ్ళిద్దరూ దిక్కులేని ఆ చచ్చిపోయినావిడ పిల్లలు! అందరూ వీళ్ళని గాలికి వదిలేసి వెళ్ళిపోయారు!

ఈ పిల్లలు ఏం గావాలి? వీళ్ళ భవిష్యత్తు ఏమిటి? ఏమో! వాళ్ళు వెక్కి వెక్కి ఏడ్చినా, ఎవరికి పుట్టిన బిడ్డలని, ఎవరికీ జాలీ? ఎందుకూ? ఏమవసరమనీ?

చీకటి పడింది నరసంచారం తగ్గిపోయింది రోడ్డుమీద ట్రాఫిక్కు లేదు

చలిగాలి మొదలయింది ఆకలిగా అన్పించింది సీతారామయ్యకి నీరసంగా వుంది

లేచి వూళ్ళోకి నడక సాగించాడు సీతారామయ్య పెచ్చుమీరి, కరడుగట్టిన స్వార్థం వంటి కటికచీకటి కన్ను పొడుచుకున్నా కానరావటంలేదు, ఆ చీకట్లో

నీరసంగా అన్పించింది సీతారామయ్యకి వూరి తూర్పు భాగం బజార్లలో — కసిగా కలబడిన కుక్కలు మొరుగుతున్నాయి

అప్రయత్నంగానే సీతారామయ్య కాళ్ళు ఆ ఇంటి దగ్గర ఆగేయి చీకట్లో ఒంటరిగా గంభీరంగా నిలబడి వుంది కావమ్మగారి పెంకుటిల్లు ఎన్నో తుఫానుల్ని ఎండల్ని, కరువు కాటకాల్ని, జడివానల్ని ఎదిరించి నిలబడి ఈనాటికీ— జీర్ణదశలోవున్నా—, ఆ ఇల్లు ఇంకా మనిషికి రక్షణ ఇవ్వగల దశలోనే వుంది అందమయిన జీవితాన్ని భవిష్యత్తులో నిలుపుకున్న ఆ ఇద్దరు పసిపిల్లలకీ— ఎంతో కొంత ఇంత నీడని తాను ఇవ్వగలనని చెప్తున్నట్లుంది ఆ ముసలి పెంకుటిల్లు!

'కావమ్మక్కా! కావమ్మక్కా'— పిలిచేడు సీతారామయ్య అతని కంఠం దుఃఖంతో పూడుకుపోయింది గొంతు రుద్ధంగా అయింది! గుండెల్లో కలక అన్పించింది ఆ ఇంటి గుమ్మానికున్న విరిగిన చెక్కల తలుపు తెరుచుకుంది

లోపల్నించి బుడ్డి దీపం వెలుగులు, చీకట్ని చీల్చి చెండాడుతూ, బయటికి దూసుకుని వచ్చేయ్! ఆ వెలుగుల్ని తనే విరజిమ్ముతున్నట్లు, కావమ్మ పండు మొహం తొంగి చూసింది, గుమ్మంలో

'ఎవరు బాబూ? ఏం కావాలి నాయనా?'— అని అడిగింది కావమ్మ

'నేనేనక్కయ్యా సీతారామయ్యనిలేవే'

'నువ్వా బాబూ! రా కూర్చో''

లోపలికడుగేసి, పీటమీద కూర్చున్నాడు సీతారామయ్య

తల్లిదండ్రులులేని ఆ పిల్లలిద్దరూ అమాయకంగా నులక మంచంమీద పడుకుని ఆదమరచి నిద్రపోతున్నారు

'మంచినీళ్ళు తాగుతావా? సీతారామయ్య బాబూ?'


'వద్దులే, అక్కాయ్'

'అన్నం తిన్నావా, నాయనా?'

'నువ్వా? నువ్వు తిన్నావా, కావమ్మక్కా?'

'పిల్లలకి పెట్టానులే. నాకు తినబుద్ధిగాలేదు. తినను'

# ఇ'వేమన' పద్యాలు




జీవి పోతమునుపె జీవవస్తువులిచ్చి
జీవి నిలుపవలయు జీవనముగ
జీవితాలగు వెనుక జీవవస్తువదేల
విశ్వదాభిరామ వినురవేమ.

చాలాసేపు అక్కడేకూర్చున్నాడు సీతారామయ్య. కావమ్మ వూ కొట్టగా ఆ కబురూ ఈ కబురూ చెప్పాడు. కడుపులో ఆకలి నకనకలాడ్తూవున్నా అక్కడ్నించి అతనికి కదలబుద్ధిగాలేదు. అలా కబుర్లు చెప్తూనే, అతని మనను, ఆ ఇంటి గత చరిత్రను మొదటిమంచీ, మళ్ళీ సింహావలోకనం చేసింది. ఏ వొక్క సంఘటననీ కూడా వదిలిపెట్టకుండా మనసులోని ముద్రలని మననం చేసుకున్నాడు సీతారామయ్య. అతని కళ్ళు చమర్చాయ్! బాగా ప్రొద్దుపోయింది. సీతారామయ్య లేచాడు.

'నేను వస్తానక్కా. ప్రొద్దుపోయింది. రేపు వస్తానులే. వెళ్తానూ! తలుపులు వేసుకో' అని చెప్పి ఇవతలకి వచ్చాడు. అతని వెనకే తలుపు మూతపడింది.

ఎదర రోడ్డుమీదకివచ్చి నిలబడి, వెనక్కి తిరిగి, కొన్ని నిముషాలుపాటు, ఆ ఇంటివయిపే చూసాడు, సీతారామయ్య. గుండెల్లోంచి తన్నుకుని పైకివచ్చిన ఒక అనిర్వచనీయమయినభావనతో, అప్రయత్నంగానే, రెండు చేతులూ జోడించి, భక్తిగా నమస్కరించాడు సీతారామయ్య, ఆ చీకట్లోనే......... ★